క్లుప్తంగా

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో నిర్మితమైన హనుమాన్ ఆలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు శర్మ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం దేవాలయ ఆవరణలో ఆలయ అభివృద్ధి తాత్కాలిక కమిటీ సభ్యులతో పూజా కార్యక్రమాలు కొనసాగించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అర్జునయ్య పాల్గొన్నారు.

బెంచీల వితరణ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల విలువ గల మూడు బెంచీలను మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ రాఘవేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమవంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కల్వకుర్తిరూరల్: కూలీలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని డీఆర్‌డీఓ నర్సింగరావు అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని పంజుగుల, ముకురాల, తుర్కలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను నర్సింగరావు పరిశీలించారు. నర్సరీలలో కొనసాగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎంపీడీఓ ఆంజనేయులుకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అవార్డు

కోడేరు: మండలంలోని మైలారానికి చెందిన జానపద కళాకారుడు డప్పుస్వామి గోవా ఇంటర్నేషల్ అవార్డు అందుకోవడంతో పలువురు నాయకులు, గ్రామస్తులు ఆయనను అభినందించారు. కన్నతల్లి ఫౌండేషన్ తెలంగాణ వారు గోవా ఇంటర్నేషనల్ అవార్డు ఎంపిక ఈనెల 26న నిర్వహించారు. ఈ అవార్డుకు ఎంపికైన డప్పుస్వామిని గోవాలోని గ్రేస్‌ఆఫ్‌కేస్ బీచ్‌లో డైరెక్టర్ రాజన్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తెలకపల్లి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ వెంకటయ్య ఎస్‌బీఎం డైరెక్టర్ రాములు, ఊశన్నలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దాసుపల్లి రైతువేదికలో స్వచ్ఛభారత్ గ్రామీణ పేజ్–2 శిక్షణలో భాగంగా రెండవ రోజు దాసుపల్లిలో అధికారుల తీరును పరిశీలించారు. ఈ మేరకు 8 వార్డులు పర్యటించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలతో కూడిన 5 మంది సభ్యులు ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు వంటి విషయాలను సర్వే చేశారు. కార్యక్రమంలో నిరంజన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

జంక్షన్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

కొల్లాపూర్: పట్టణ సుందరీకరణ కోసం చౌరస్తాలో చేపట్టిన జంక్షన్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పట్టణంలో పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ పనులను పరిశీలించారు. ఆర్డీఓ కార్యాలయంలో నిర్మిస్తున్న జంక్షన్ పనులను తిలకించారు. ఫుట్‌పాత్ నిర్మాణం కారణంగా రోడ్లపైనే వాహనాలను నిలుపుతున్నారని, దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఫుట్‌పాత్ తొలగింపు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం యానివర్సరీ వేడుకలు నిర్వహించారు. ఇంటర్ రెండో ఏడాది చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, అధ్యాపకులు వినయ్‌కుమార్, శ్రీనివాసరావు, ప్రవీణ్, రాగమయి, మయూరి, స్వర్ణలత, శివలీల, రేవతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరంలో మంగళవారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంతంలో గతంలో నేను చేసిన అభివృద్ధే తప్ప ఈ నాలుగేళ్లలో చేసిందేమి లేదన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో తుమ్మోజు హరిప్రసాద్, సంఘాల రాజు, మాజీ జెడ్పీటీసీ హనుమంతు, నాగరాజు, వెంకటయ్య, రవి పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

చారకొండ: మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీఓ జయసుధ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల వారిగా ఉపాధిహామీ కూలీల ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీఓ వెంకటేష్, ఏపీఓ వాస్‌దేవ్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతోపాటు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలకపల్లి ఉన్నత పాఠశాల, కేకేరెడ్డి, సిద్దార్థ, పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో, బిజినేపల్లి మండలంలోని కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల, తాడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల, కల్వకుర్తి పట్టణంలో సరస్వతి శిశుమందిర్, పంజుగుల ప్రాథమిక పాఠశాల పెంట్లవెల్లిలో జెడ్పీ హెచ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్, కోడేరు మండలం లూమింగ్ బర్డ్స్ పాఠశాల, పెద్దకొత్తపల్లి మండలంలోని లిటిల్‌బడ్స్ స్కూల్, కొల్లాపూర్ పట్టణంలోని ఎస్సీ గురుకుల పాఠశాల, లింగాల మండల పరిధిలోని లింగాల, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే అమ్రాబాద్ మండలం ఈగలపెంట డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా బిజినేపల్లి మండలం పాలెం డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


పెద్దపల్లిలో విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న ఉపాధ్యాయులు


సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థినులు


లింగాల ఉన్నత పాఠశాలలో..


కొల్లాపూర్‌లో..


పంజుగులలో సైన్స్‌డే


ఈగలపెంట డీఏవీ పాఠశాల సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న క్లాస్‌మేట్‌సభ్యులు

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

వెల్దండ: లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్పీ మనోహర్ అన్నారు. మంగళవారం రాత్రి వెల్దండలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ విజయం రీజియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వెనకబడిన జిల్లాలో నాగర్‌కర్నూల్ ఒకటని, అందులో వెనకబడిన గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలు చాలా అవసరం అన్నారు. పోలీస్ శాఖ తరపున లయన్స్ క్లబ్ వారికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, లయన్స్‌క్లబ్ చెర్‌పర్సన్ వెంకటేష్, డిస్టిక్ గవర్నర్ రఘు, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ హరినారాయణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ మనోహర్

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తిరూరల్: కంటి సమస్యలు ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని మండల పరిషత్ అధ్యక్షుడు మనోహర చెన్నకేశవులు అన్నారు. మంగళవారం మండలంలోని పంజుగులలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు బృందాలు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ దేవేందర్ పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, తుమ్మలసూగూరులలో కంటి వెలుగు కొనసాగుతోంది. మంగళవారం పరీక్షా కేంద్రాన్ని ఎంపీడీఓ గంగమోహన్ పరిశీలించి కంటి పరీక్షలు చేయించుకున్నాడు.

అచ్చంపేట రూరల్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. మంగళవారం 15వ వార్డులో కౌన్సిలర్ మనోహర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కంటి వెలుగు నిర్వహించారు.

నట్టల నివారణ మందు తాపించాలి

పెద్దకొత్తపల్లి: గొర్రెలు, మేకలను వడదెబ్బ తగలకుండా సంరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. పెద్దకొత్తపల్లి, సాతాపూర్, చెన్నపురావుపల్లి, కల్వకోలు గ్రామాలలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. పశువైద్యాధికారులు వెంకటేశ్వర్లు, సలీం, మేమారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

వెల్దండ: గొర్రెలకు, మేకలకు రైతులందరు నట్టల నివారణ మందులు వేయించాలని డాక్టర్ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దాపూర్, కుప్పగండ్ల, కేస్లీతండా, మర్రిగుంతతండాలో నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, సిబ్బంది ఉన్నారు.


పెద్దాపూర్‌లో మందులను ఇస్తున్న వైద్యులు

నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసన

వెల్దండ: మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని ప్రీతి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గిరిజన విద్యార్థి నవీన్ మృతికి కారణమైన వారిని సైతం శిక్షించాలన్నారు. అనంతరం నిందితుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీహెచ్ రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పంతునాయక్, నాయకులు కాడు రామ్‌నాయక్, పాండునాయక్, ఆయా గిరిజన తండాల నాయకులు తదితరులు ఉన్నారు.


దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలు భాగస్వాములవ్వాలి


రోడ్లను ఊడ్చుతున్న చైర్మన్, కమిషనర్

కల్వకుర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పట్టణ ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మున్సిపాలిటీ కమిషనర్ ఆక్రిత్ కుమార్, సిబ్బందితో కలిసి రోడ్లను ఊడ్చారు. అదేవిధంగా రోడ్లపై గృహ నిర్మాణానికి సంబంధించిన ఏవైనా మెటీరియల్‌ను వేస్తే భారీ జరిమానాలు తప్పవని, ప్రజలంతా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శివకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

జోరందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వెంకట్

ఉప్పునుంతల: తపస్ అభ్యర్థి ఏవీఎస్ రెడ్డి గెలుపు కోసం మంగళవారం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వంగూరు: ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి డాక్టర్ కాటెపల్లి జనార్దన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్‌రావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి, పోల్కంపల్లి, డిండిచింతపల్లి పాఠశాలలో పర్యటించారు.

మన్ననూర్: యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోరారు. మంగళవారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ ఐటీడీఏ, ఆశ్రమ ఉన్నత పాఠశాల, దోమలపెంట పాఠశాలలను సంఘం ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు.

అంతర్గత మార్కుల మూల్యాంకనం పరిశీలన

లింగాల: మండల పరిధిలోని లింగాల, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ప్రత్యేక మానిటరింగ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో ప్రాజెక్ట్ వర్క్, ల్యాబ్, ఆక్టివిటీస్, స్లిప్ టెస్టులు, నోట్స్‌లను పరిశీలించారు. విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయాలని హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాష, మాసమ్మ ఉపాధ్యాయులకు సూచించారు.

అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయండి

చారకొండ: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం మార్చి 1, 2, 3 తేదిలలో చేపడుతున్న సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, లక్ష్మమ్మ, నారాయణమ్మ, విమల, కమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి మంగళవారం తెలిపారు.

కల్వకుర్తి: అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మూడు రోజుల పాటు సమ్మె నిర్వహిస్తున్నామని, సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మంగళవారం పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కల్వకుర్తిరూరల్: కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ సీనియర్ నాయకుడు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రజాగోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, శక్తికేంద్రం ఇన్‌చార్జ్ బాబీదేవ్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

నాగర్‌కర్నూల్ క్రైం: ఆర్టీసీ కార్మికులు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తారని నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఏడీసీ (కంట్రోలర్) విధులు నిర్వహిస్తున్న పర్వతాలు పదవీ విరమణ పొందాడు. ఈ సందర్భంగా డిపోలో పర్వతాలుకు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. అనంతరం డీఎం మాట్లాడుతూ కార్మికుల యోగక్షేమాల కోసం ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికే గాని.. జీవితానికి కాదని సూచించారు. సిబ్బంది శంకర్‌నాయక్, డీవీ స్వామి, భాస్కర్, శ్రీనివాసులు, డీఆర్ రెడ్డి, పరశురాములు, శ్రీనివాసులు, నారాయణ, పీఎస్ రావు, బాలస్వామి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు ఆనంద్‌గౌడ్ పరిశీలించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగులకి చెందిన పర్వీన్ బేగానికి మంజూరైన రూ.23,500, భాగ్యలక్ష్మీకి రూ.6వేల సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీ రాములు మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

విశ్వ బ్రాహ్మణులు సంఘటితమవ్వాలి

అచ్చంపేట రూరల్: విశ్వబ్రాహ్మణులంతా సంఘటితమై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ విష్ణుమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేపడుతున్న మూడురోజుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య పిలుపునిచ్చారు. సోమవారం శిశు సంక్షేమశాఖ అధికారి పీడీ వెంకటలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు.

ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

ఉప్పునుంతల: మండలంలోని ఫిరట్వానిపల్లి శివారులోని వ్యవసాయ పొలాల్లో ఉన్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య విగ్రహాన్ని చెక్కిన పురాతన శిల వద్ద నూతన ఆలయ నిర్మాణానికి మంగళవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహగౌడ్, గ్రామ సర్పంచ్ శివుడు, ఇతర గౌడ సంఘం నాయకులు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంజయ్యగౌడ్, విజయగౌడ్, శ్రీనివాసగౌడ్, తిర్పతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కాటమయ్య ఆలయాన్ని నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న గౌడ సంఘం నాయకులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ: మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన వారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మంగళవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. పిల్లల చదువులకు ఫౌండేషన్ సహకారం ద్వారా సహాయం అందిస్తామన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈదన్నగౌడ్, నాయకులు గణపతిగౌడు, అల్లాజీ, బాల్‌రాజ్, అల్లాజీదిన్, ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి, రమేష్‌నాయక్, కొండల్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

'బీఆర్‌ఎస్‌తో పేదలకు ఒరిగిందేమీ లేదు'

వంగూరు: బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పండిత్‌రావు, నాయకులు మల్లయ్య, మొగిలయ్య, మల్లేష్, రఫి, సత్యనారాయణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని మూలమడత తండాలో హాథ్ సే జోడో హాథ్ యాత్రలో పాల్గొని మాట్లాడారు.


మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

వెల్దండ: దేశంలో, రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కోరుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గుండాలలో శ్రీ అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిరపపంటపై క్షేత్ర ప్రదర్శన

తాడూరు: మండలంలోని పర్వతాయిపల్లిలో మిరప పంటపై రావేఫ్ విద్యార్థులు, వ్యవసాయాధికారి సాయిరమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిరప పంటలో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ వంటి వాటిపై రైతులకు రావేఫ్ విద్యార్థులు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ మధ్య కాలంలో మిరప పంటకు ఎండు తెగులు సోకి బాగా నష్టం వాటిల్లిందని, ఎండు తెగులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శివ, ఏఈఓ కార్తీక్, రావేఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి, రావేప్ విద్యార్థులు

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోడేరు: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీడీపీఓ వెంకటరమణమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీల సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాలు, గుడ్లు తప్పని సరిగా గర్భిణులకు, చిన్నారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది వరలక్ష్మి, పద్మ, నాగమణి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీఓ వెంకటరమణమ్మ

సమస్యలను పరిష్కరించండి

లింగాల: మండల కేంద్రంలోని ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ లింగమ్మ, సామాజిక కార్యకర్త కాట్రావత్ రాంజీనాయక్ సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం పలు వార్డులలో ఎంపీపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, నిరంజన్, వెంకటయ్య, అశోక్, ఈశ్వరయ్య, లక్ష్మయ్య, భోజ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: కోడేరు ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు మంగళవారం ఎస్పీ మనోహర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ సీపీఎం నాయకులు నర్సింహపై కోడేరు ఎస్‌ఐ అవమానకరంగా మాట్లాడి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, నర్సింహ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు నిత్యావసర సరుకుల పంపిణీ



మన్ననూర్: లింగాల మండల పరిధిలోని నల్లమల లోతట్టు ఆలపీ ప్రాంతంలోని రాంపూర్ పెంటలో పూరి గుడిసె దగ్ధమైన సంఘటనలో నిరాశ్రయులైన చెంచు పెద్ద బయ్యన్న కుటుంబానికి అటవీశాఖ తరుపున మంగళవారం 50 కేజీల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఫారెస్టు రేంజర్ ఈశ్వర్ సూచన మేరకు అటవీశాఖ సిబ్బంది యాదయ్య, మహేష్‌లు రాంపూర్ పెంటకు వెళ్లి బియ్యం అందజేశారు.